తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
శుక్రవారం
31 అక్టోబర్ 2025
పేజీలు : 8
Follow :

# రైతులను ముంచేసిన మొంత తుఫాను



**కథలాపూర్ అక్టోబర్ 30 (జనంసాక్షి)**
మొంత అకాల తుఫాను వల్ల చేతికి వచ్చిన పంట వర్షంలో పారుతూ పోతూ ఉంటే రైతులలో దుఃఖం ఆగలేక ఏం చేయలేక చూస్తూ ఉండిపోయిన రైతులు రేపు మాపో చేతికి రావాల్సిన డబ్బులు వచ్చేస్తాయని ఆనందంలో ఉన్న రైతులు అకాల వర్షానికి చేతికి వచ్చిన పంట నీళ్లతో కొట్టుకుపోతుంటే రైతుల ఆవేదనతో దిగుబ్రాంతికి లోనయ్యారు. నష్టపోయిన పంటకు ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు వ్యక్తం చేసారు



## నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..

○ జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..

○ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్..

**గోదావరిఖని, జనంసాక్షి :**
రామగుండం నియోజకవర్గం పరిధిలో చేపట్టిన పలు అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ నగర కార్పొరేషన్ పరిధిలో టియూఎఫ్ఐడిసి క్రింద చేపట్టిన పలు అభివృద్ధి పనులు,ఇతర పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతి పర్యవేక్షిస్తూ చిన్నచిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి సకాలంలో పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఆర్ అండ్ బి ఈఈ భావ్ సింగ్, ఈఈ మున్సిపల్ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. మిగతా 7లో

## హుజురాబాద్ నూతన బార్ అసోసియేషన్ అధ్యక్షుడి గా నూతల శ్రీనివాస్ నియామకం..



జమ్మికుంట, అక్టోబర్ 30 (జనం సాక్షి): తేది. 30/10/2025 గురువారము రోజున హుజురాబాద్ భార్ అసోసియేషన్ కు చెందిన సుమారు (30) మంది సీనియర్ %ఒ% జూనియర్ న్యాయవాదులు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎర్రోల్ల రమేశ్ అధ్యక్షతన అత్యవసర సమావేనము నిర్వహించినారు.ఈ సమావేశములో అందరం న్యాయవాదులం భార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ యతిపతి అరుణ్ కుమార్ న్యాయనాదుల సంక్షేమానికి విరుద్ధంగా, న్యాయ వాదులను కించ పరుస్తూ ఎగ్జిక్యూటివ్ బాడిమెంబర్ ను అవ మానపరుస్తూ అడ్వకేట్ల సంక్షేమానికి విరుద్ధంగా వ్యవహరిస్తూ ఒంటెద్దు పోకడలతో అడ్వకేట్లకు అన్యాయం చేస్తున్నందున అందరం న్యాయవాదులం కలిసి ఏకపక్షంగా అతన్ని అద్యక్ష పదవినుండి తొలగించి అతని స్థానంలో వైస్ ప్రెసిడెంట్ గా ఉన్న నూతాల శ్రీనివాస్ ను కొత్త అధ్యక్షునిగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్నికైన నూతల శ్రీనివాస్ ను మాజీ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లు అందె వెంకటేశ్వర్ రాజ్, బండికళాధర్,జనరల్ సెక్రటరీలు ఎర్రోళ్ల రమేష్, మాజీ జనరల్ సెక్రెటరీ కడార్ల సాంబ మూర్తి, ఏభూషి లింగారెడ్డి, కనకం తిరుపతి,ములుగుకొండయ్య మొలుగురి సదయ్య,పొట్లపల్లి శ్రీధర్ బాబు అభినందనలు తెలిపారు.

## టూ కె రన్ లో యువతివకులు పాల్గొనాలి



**ముస్తాబాద్ అక్టోబర్ 30 (జనం సాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా 2కె రన్ స్థానిక గ్రామపంచాయతీ నుండి ఏఎంఆర్ గార్డెన్ వరకు నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎస్సై గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల యువతి యువకులు, ఉద్యోగస్తులు పత్రిక విలేకరులు 2కే రన్ లో పాల్గొని విజయవంతం చేయాలి. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే ఉదయం ఐదు గంటలకు వాకింగ్ వ్యాయామం చేయడం వలన ఆరోగ్యంగా ఉండడం జరుగుతుంది ఆరోగ్యం పై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.

# బహుముఖ విస్తరణతోనే సింగరేణికి భవిష్యత్..

- ప్రక్రియ పారదర్శకంగా ఉంటే విజిలెన్స్ అవసరం ఉండదు... - విభిన్న రంగాల్లో సింగరేణి సాధిస్తున్న పురోగతి భేష్..

- విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో మాజీ సీఎండీ ఏపీవీఎన్ శర్మ.. - సింగరేణి గ్లోబల్ ద్వారా అంతర్జాతీయ మైనింగ్ కార్యక్రమాలు సీఎండీ బలరామ్..



**గోదావరిఖని, జనంసాక్షి :**
ప్రతి పనిలో/ ప్రక్రియలో పారదర్శకత ఉన్నప్పుడు విజిలెన్స్ అవసరం అంతగా ఉండదని, లోప భూయిష్టంగా వ్యవస్థ ఉన్నప్పుడు అక్రమాలకు, అవినీతికి ఆస్కారం ఉంటుందని సింగరేణి సంస్థ మాజీ సీఎండీ ఏపీవీఎన్ శర్మ పేర్కొన్నారు.హైదరాబాద్ సింగరేణి భవన్‌లో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవాల కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమానికి సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఎపివిఎన్ శర్మ ప్రసంగిస్తూ సింగరేణి సంస్థలో పనిచేసిన కాలంలో తీసుకువచ్చిన సంస్కరణల గురించి సంక్షిప్తంగా ప్రస్తావించారు.సింగరేణి సంస్థ ప్రస్తుతం బొగ్గు ఉత్పత్తి చేస్తున్నప్పటికీ వ్యాపార విస్తరణ చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. రానున్న కాలంలో బొగ్గుకు ప్రపంచవ్యాప్తంగా ప్రాధాన్యం తగ్గిపోతుందని,ఇప్పటికే కొన్ని విదేశాల్లో బొగ్గు తవ్వకాన్ని నిలిపివేశారని పేర్కొన్నారు.సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు,ఇతర దేశాలకు విస్తరించడం హర్షించదగిన విషయమని ఆయన ప్రశంసించారు.ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ 1998 ప్రాంతంలో మూసివేతకు చేరువగా వెళ్ళిన సింగరేణి సంస్థకు తిరిగి ప్రాణ ప్రతిష్ట చేసిన గొప్ప అధికారి ఎపివిఎన్ శర్మ అని ప్రశంసించారు.సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా ఒడిశా రాష్ట్రంలో బొగ్గు బ్లాక్ ను ప్రారంభించిందని, రాజస్థాన్ రాష్ట్రంతో కలిసి సోలార్, థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తుందని, కర్ణాటక రాష్ట్రంలో బంగారం, రాగి అన్వేషణ జరుపుతోందని,ఈ విధంగా బహుముఖ వ్యాపార విస్తరణ చర్యలతో సింగరేణి గ్రీన్ ఎనర్జీ సంస్థగాను, సింగరేణి గ్లోబల్ లిమిటెడ్ సంస్థగాను విస్తరించనుందని తెలిపారు.
ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, కె.వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, పలువురు అధికారులు ఏపీవీఎన్ శర్మ సేవలను గుర్తు చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి విచ్చేసిన ఆయనను ఘనంగా సన్మానించారు.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోల్ మూవ్మెంట్ , చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.వెంకన్న వందన సమర్పణ చేశారు.కార్యక్రమంలో జీఎం(కో-ఆర్డినేషన్) టి.శ్రీనివాస్, అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు, వివిధ విభాగాల అధిపతులు, అధికారులు పాల్గొన్నారు.

# నెరెళ్ళ వారి 74,75 వ పెళ్ళి కానుక అందచేత



**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30, (జనం సాక్షి)** మండలం లోని తిమ్మాపూర్ గ్రామంలో గ్రామ తా జా మాజీ సర్పంచ్ నెరెళ్ళ హేమ లత – దేవేంధర్ లు అంద చేస్తున్న నెరెళ్ళ వారి కళ్యాణ కానుక ను గురువారం రోజున 74 వ పెళ్లి కానుక చెప్యాల నాగయ్య విజయ కూతురు వైష్ణవి నరేందర్ ల వివాహానికీ రుపా యలు 5016/- చెక్కును అందించారు. 75 వ కల్యాణ కానుక ధర్మారపు రఘు శ్యామల కూతురు సాహిత్య మహేష్ ల వివాహానికీ రుపాయలు 5016/- చెక్కు అందచేయడం జరిగింది . ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మాజీ సర్పంచ్ బోడ లింగారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ రాజేషుని (కంపెనీ )భూమయ్య, కట్పల్లి సుధాకర్ రెడ్డి, ఏనుగు శ్రీనివాస్, బోడ నవీన్, కుంట భాస్కర్, ఏనుగు రతీష్, భూక్యా లింబాద్రి, అవుసలా రమేష్, చిట్యాల రాజేందర్, రాజేషుని రవి కుమార్, ధర్మారపు సుధాకర్, జెట్టి సుధాకర్,ఏనుగు శ్రీనివాస్ రెడ్డి మొండి ప్రవీణ్, చెప్యాల మోహన్, చెప్యాల నర్సయ్య, బిర్కుల సురేష్, తాండ్ర వెంకట్ చెప్యాల నరేష్, కొత్తూరు నర్సయ్య, గౌనె నరేష్ రవి, చెప్యాల పురుసోత్తం, గంగన్న రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలకు రెండవసారి మహాపాదయాత్తకు బయలుదేరిన మామిడిపెల్లి లక్ష్మణ్



**రాయికల్ అక్టోబర్ 30(జనం సాక్షి):**రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మామిడిపెల్లి లక్ష్మణ్ ఏడవ సారి శ్రీ అయ్యప్ప స్వామి మాల ధారణ చేసి, ఐదు సార్లు పెద్ద పాదం, గత సంవత్సరం మహా పాదయాత్ర చేశాడు. గురువారం ఏడవసారి మాలధారణ చేసి అభినవ శబరిమల రాయికల్ అయ్యప్ప గుడి నుండి మహా పాదయాత్రకు బయలుదేరాడు. గత సంవత్సరం, ఈ సంవత్సరం మహా పాదయాత్ర చేయడం అనేది ఎంతో అదృష్టం ఉంటేనే ఈ విధంగా భగవంతున్ని సేవించుకునే మహద్భాగ్యం కలిగిందని మామిడిపెల్లి లక్ష్మణ్ అన్నాడు. అయోధ్య లో భవ్యమైన శ్రీ రామ మందిరం నిర్మాణంకై చేపట్టిన మొదటిసారి రెండోసారి కరసేవ కర సేవ చేసే భాగ్యాన్ని దేవుడు ప్రసాదించాడని అన్నాడు. భక్తితో మానసిక పరివర్తన, స్థైర్యం లభిస్తుందని అన్నాడు. రెండోసారి శబరిమలకు మహా పాదయాత్రకు బయలుదేరిన మామిడిపెల్లి లక్ష్మణును పలువురు అభినందించారు.

# తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలి

## సిపిఐ గుంటి వేణు



**ముస్తాబాద్ అక్టోబర్ 30 జనం సాక్షి**ముస్తాబాద్ మండలం కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో పోతుగల్ ఐకెపి కొనుగోలు కేంద్రాన్ని సిపిఐ జిల్లా ప్రతినిధి బృందం తడిసిన ధాన్యాన్ని పరిశీలించడం జరిగింది సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి గుంటి వేణు మాట్లాడుతూ ఆరుగాలం పండించిన పంట వర్షాల మూలంగా తడిసి రైతాంగం తీవ్రంగా నష్టపోయింది రైతుల పెట్టుబడి కూడా చేతికి రాకుండా పోయింది తడిసిన ధాన్యాన్ని తక్షణంగా ప్రభుత్వ మద్దతు ధర అయినా 2389 రూపాయలకు క్వింటాల్ చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తున్నాం రైతు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు వర్షాభావం నుంచి తట్టుకొని ధాన్యాన్ని రక్షించుకోవడానికి ప్రభుత్వము రైతులకు తక్షణంగా టార్ ఫిలిం అందించాలని చాలా కాలం నుంచి ప్రభుత్వాలను కోరుతూనే ఉన్నాం కానీ ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన తర్వాత కేంద్రాలకు ధాన్యం వచ్చిన తర్వాత ప్రేమతో సంబంధం లేకుండా వెనువెంటనే కొనుగోలు చేసినట్టు ఉంటే ఈ నష్టం జరిగేది కాదు ప్రతి సీజన్లో ఇలాంటి వర్షాలు వస్తాయని తెలిసిన ప్రభుత్వా నిర్లక్ష్య వైఖరి మూలంగానే రైతాంగం తీవ్రంగా నష్టపోయింది ఇది ప్రభుత్వానికి ముందుచూపు లేకపోవడం వలన జరిగిన నష్టం తడిసిన ధాన్యం ఆరబెట్టుకోవడానికి టార్ ఫిలింలు కిరాయికి కొనుగోలు తెచ్చుకోవడం మూలంగా రైతంగం వేలాది రూపాయల నష్టాన్ని సంభవిస్తుంది మోస్తుంది కొనుగోలు కేంద్రాలకు వచ్చిన తడిసిన ప్రతి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఈ రైతాంగాన్ని ఆదుకోవాల్సిన అవసరం ఉంది లేని పక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో వేలాది మంది రైతులతో మరొక ఉద్యమాన్ని చేయబోతున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మిద్ది నరసన్న అలవేణి మల్లన్న, బాలయ్య మల్లేశం, రైతులు పాల్గొన్నారు

# కంపెనీ స్థాయి క్రీడా పోటీల విజేతలు వీరే

### బాల్ బాడ్మింటన్‌లో విజేత మందమర్రి-బెల్లంపల్లి జట్టు

### కబడ్డీ విజేతగా ఆర్జీ-1,2 ఏరియా జట్టు




**యైటింక్లయిన్ కాలనీ అక్టోబర్ 30 (జనంసాక్షి) :** సింగరేణి ఆర్జీ- 2 ఏరియాలో జరిగిన కంపెనీ స్థాయి క్రీడా పోటీలు గత రెండు రోజులు జరిగాయి. ఈ పోటీల్లో బుధవారం రాత్రి జరిగిన ఫైనల్ పోటీల్లో బాల్‌బాడ్మింటన్ విభాగంలో మందమర్రి, బెల్లంపల్లి జట్టు, భూపాలపల్లి, ఆర్జీ-3 జట్టు తలపడగా మందమర్రి, బెల్లంపల్లి జట్టు విజేతగా నిలిచింది. కబడ్డీ ఫైనల్ పోటీలలో ఆర్జీ- 1,2 జట్టు అండ్ శ్రీరాంపూర్ జట్టు తలపడ్డాయి. ఈ పోటీల్లో విజేతగా ఆర్జీ-1, 2 జట్టు విజయం సాధించింది. వర్షం కారణంగా ఈ ముగింపు సమావేశం ఎన్‌సీఓఏ క్లబ్‌లో ఏర్పాటు చేయగా ఆర్జీ-2 ఏరియా ఎస్‌ఓటుజీఎం మాలోత్ రాముడు ముఖ్యతిథిగా హాజరై విజేత జట్లకు ట్రోఫీలను అందజేసి అభినందించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ... ఇదే క్రీడా స్పూర్తిని కోలిండియా స్థాయి పోటీలలో కూడా ప్రదర్శించి సింగరేణి సంస్థను విజేతగా నిలపాలని ఆకాంక్షించారు. కార్మికుల సంక్షేమంతోపాటు క్రీడల అభివృద్ధికి కూడా సంస్థ సీఎండీ బలరాంనాయక్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. నాగపూర్‌లో జరిగిన 52 కేజీల పవర్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకాన్ని సాధించిన ఎంజీటీగా విధులు నిర్వహిస్తున్న ఎస్‌కే.ఆసియా బేగంని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏరియా డీజీఎం(ప), డబ్ల్యూపీఎస్ చీఫ్ కోఆర్డినేటర్ పీ. అరవింద్ రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ నాయకులు జిగురు రవీందర్, వీకేపీ ఏజెంట్ నెహ్రూ, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్. సాధన్, ఏరియా క్రీడల కో-ఆర్డినేటర్ నరేందర్ రెడ్డి, ఇతర ఏరియా క్రీడల సూపర్‌వైజర్స్ అశోక్, పర్స శ్రీనివాస్, జాన్ వేస్లీ తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి


### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### పోలీస్ అమరవీరుల సంస్మరణ లో బాగంగా రక్తదాన శిబిరం



**జగిత్యాల బ్యూరో జనం సాక్షి( అక్టోబర్30)** పోలీస్ అమరవీరుల సంస్మరణ లో భాగంగా పోలీసు అమరవీరుల త్యాగలను స్మరిస్తూ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బ్లడ్ డొనేషన్ క్యాంప్ కు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరుకావడం జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ లు వెంకటరమణ ,రఘు చంధర్, వివిధ సర్కిళ్ల సి. ఐ లు, ఎస్సై లు మరియు పోలీస్ సిబ్బంది, యువత స్వచ్ఛంద రక్తదానం చేశారు సుమారు 200 యూనిట్ల బ్లడ్ ను సేకరించడం జరిగిందని రెడ్ క్రాస్ సొసైటీ తెలిపింది. పోలీస్ అమరవీరుల సంస్మరణలో భాగంగా ప్రతీ సంవత్సరం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాకు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్ అమరవీరులను ఎప్పటికీ మర్చిపోకుండా,నిత్యం గుర్తు చేసుకోవడానికి జిల్లాలో పోలీస్ అమరవీరుల సంస్మరణ కార్యక్రమాలలో భాగంగా అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోలీసులు చేపడుతున్న ఇట్టి కార్యక్రమాలకు యువత నుండి అనూహ్య స్పందన రావడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా తాజాగా శరీరంలోకి కొత్త రక్తం ఉత్పత్తి అయ్యి ఆరోగ్యంగా ఉంటామని సూచించారు. కావున ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడడటానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క రక్తదాన శిబిరంలో పాల్గొని బ్లడ్ డొనేట్ చేసిన ప్రతి ఒక్కరికి పోలీస్ శాఖ తరపున అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వెంకటరమణ ,రఘు చందర్, డాక్టర్ దీపిక, ఇండియన్ రెడ్ క్రాస్ సోసైటీ సిరిసిల్ల శ్రీనివాస్, ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు,సి.ఐ లు రామ్ నరసింహ రెడ్డి, రవి, కరుణాకర్, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది, యువత పాల్గొన్నారు.

# ఉప్పొంగిన వాగులు,చెరువులు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (జనంసాక్షి)** వేములవాడ నియోజ కవర్గంలో మొంథా తుఫాను ప్రభావంతో పలుచోట్ల కాజ్ వేలు తెగిపోయాయి .పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి .మొంథా తుఫాను ప్రభావం వేములవాడ నియోజకవర్గంలో రైతులను, ప్రజలను అతలాకుతం చేసింది. బుధవారం ఏకధాటిగా కురిసిన వర్షానికి ఎగువ నుంచి వచ్చిన వరద నీటితో కోనరావుపేటలోని నిమ్మపల్లి చెరువు మత్తడి దూకడంతో మూలవాగు ఉధృతంగా ప్రవహించింది. మూలవాగు ప్రవాహంతో సిరిసిల్ల, నిజామాబాద్ ప్రధాన రహదారిలోని కొండాపూర్ శివార్ పెంటివాగు వద్ద కాజ్వే తెగిపోయింది. దీంతో వాహనాల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు .వెంకట్రావుపేటలోని గద్దగుట్ట చెరువు, కేశవరావు చెరువులోకి నీరు ఉధృతంగా వచ్చి చేరడంతో ప్రమాద స్థాయితో చెరువు తెగిపోయే పరిస్థితి వచ్చింది. చెరువు కట్టపై చిన్నపాటి బుంగపడడంతో బలహీనపడింది.మూలవాగు మానేరు వాగు ప్రవాహంతో బోయినపల్లి మండలం మాన్వాడ వద్ద ఉన్న మిడ్ మానేరు ప్రాజెక్టులోకి 9675 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ఇదే సమయంలో దిగువన ఎల్‌ఎండి జలాశయానికి 5175 క్యూసెక్కుల నీటిని పంపిస్తున్నారు. జలాశయం పూర్తి సామర్థ్యం 27.55 టీఎంసీలు కాగా ప్రస్తుతం 26.76 క్యూసెక్కుల నీరు నిలువ ఉంది.ఎగువ నుంచి వచ్చే ఇన్ఫో ఆధారంగా నీటి విడుదల ఉంటుందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు.

# నేలకొరిగిన వరి పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**మంథని, (జనం సాక్షి) :** పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలంలో గల వివిధ గ్రామలలో వర్షా లు, గాలుల వల్ల ఒరిగిన వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ గురువారం సందర్శించారు. ఈ క్రమంలో మండల రైతులకు కొన్ని సూచనలు చేశారు. వరి పాలు పోసుకునే దశలో ఉన్నట్లయితే వరి చేలల్లో నిలిచిన నీటిని అంతర్గత కాలువలు ద్వారా తొలగించాలి. వర్షాలు తగ్గిన తర్వాత గింజ రంగు మారకుండా ఉండడానికి ప్రొపికోనజోల్ పిచికారి చేయాలి. గింజ గట్టి పడి దశలో కోతకు సిద్ధంగా ఉన్న వారి పొలాల్లో నిల్వ ఉన్న నీటిని తీసివేయాలి. తరువాత గింజ రంగు మారకుండా మొలకెత్తకుండా 50 గ్రాముల ఉప్పును నీటితో కలిపి పిచికారి చేయాలి. పంట కోత అయిపోయిన వడ్లకు సంబంధించి ఒక క్వింటాల్ ధాన్యానికి ఒక కిలో ఉప్పు కలవడం లేదా ఐదు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేయడం వల్ల గింజ నల్లగా మారకుండా మొలకెత్త కుండా ఉంటుందని రైతులకు సూచించారు.

# ఏఐటీయూసీ కృషితో అండర్‌గ్రౌండ్ అన్‌ఫిట్‌తో

- మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్స్‌కు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్
- ఆదేశాలు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం
- నవంబర్ 30లోపు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం
- ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ వెల్లడి



**గోదావరిఖని, జనంసాక్షి** :మార్చి 2018 నుండి జూలై 2025 వరకు జరిగిన కార్పొరేట్ మెడికల్ బోర్డులో అన్‌ఫిట్ అయిన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్స్‌కు సర్ఫేస్‌లో జనరల్ మజ్దూర్/ జనరల్ అసిస్టెంట్‌లకు సూటబుల్ జాబ్ కోసం మెడికల్ ఎగ్జామ్‌నిర్వహిస్తారు .సింగరేణిలో అనారోగ్యంతో మెడికల్ అన్‌ఫిట్ ఐన మైనిం గ్‌స్టాఫ్, ట్రేడ్స్‌మెన్‌లకు ఏఐటియుసి కృషి వల్ల సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు సింగరేణి యాజమాన్యం గురువారం ఆదేశాలు జారీ చేసిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.సింగరేణిలో గతంలో గుర్తింపు సంఘంగా ఉన్న ఏఐటియుసి హయాంలో అనారోగ్యంతో మెడికల్ అన్‌ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్స్‌కు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇచ్చేవారని,కాని 2018 మార్చి నుంచి దానిని నిలిపివేసి సర్ఫేస్‌లో జనరల్ మజ్దూర్, క్యాటగిరి వన్‌లో పోస్టింగ్ ఇవ్వడం జరిగిందని, దీని వల్ల సింగరేణిలో చాలా మంది మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ చాలా మానసికంగా,ఆర్థికంగా నష్టపోయారని, దీనికి కారణం అప్పటి గుర్తింపు సంఘం టిబిజికెఎస్ యాజమాన్యం అవలంబించిన కార్మిక వ్యతిరేక విధానాలను అడ్డుకోవడంలో వైఫల్యం చెందినందునే మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్ మెన్స్ కు తీవ్ర నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నోసార్లు వీరి గురించి ఏఐటియుసి అనేక విధాలుగా ఆందోళన కార్యక్రమాలు, పోరాటాలు, మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్స్ చేసిన ఆందోళనలకు ఏఐటియుసి అండగా నిలిచినప్పటికిని టిబిజికేఎస్ సంఘం యాజమాన్యంపై ఒత్తిడి చేయడంలో వైఫల్యం చెందిందని ఆయన పేర్కొన్నారు.సింగరేణి లో 2023లో జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో మైనింగ్ స్టాప్‌కు, ట్రేడ్స్‌మెన్‌లకు అండర్ గ్రౌండ్‌లో అన్ ఫిట్ ఐన వారికి సూటబుల్ జాబ్ ఇప్పిస్తామని ఏఐటియుసి ఇచ్చిన హామీ మేరకు యాజమాన్యంపై ఒత్తిడిచేసి నవంబర్ 28,2024న జరిగిన డైరెక్టర్–పా స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం, మార్చి 7, 2025న సిఅండ్ఎండి స్థాయి సమావేశంలో పట్టుబట్టి గత ఒప్పందం ను అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.యాజమాన్యం దీనిపై అంగీకరించి ఒక కమిటీ వేసి పరిష్కారం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.ఈ కమిటీ ఇచ్చిన నివేదిక ప్రకారం గా అనగా మార్చి 2018 నుండి జూలై 2025 వరకు జరిగిన కార్పొరేట్ మెడికల్ బోర్డు లో అండర్ గ్రౌండ్‌లో అన్‌ఫిట్ ఐన మైనింగ్ స్టాఫ్, ట్రేడ్స్‌మెన్స్‌కు సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇచ్చేందుకు యాజమాన్యం గురువారం ఆదేశాలు జారీచేసిందని ఆయన పేర్కొన్నారు. ఇది ఏఐటియుసి సాధించిన ఘనత అని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుసగా ఒకటొకటిగా అమలు చేసేందుకు కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు.కొన్ని కార్మిక సంఘాలు ఏఐటియుసి పై అనవసరపు విమర్షలు చేస్తూ కార్మికుల ను తప్పు దోవ పట్టిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అదే విధంగా మిగతా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# విపత్కర పరిస్థితుల్లో ధైర్యంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**గోదావరిఖని, జనంసాక్షి** :వైద్యవృత్తిని ఎంచుకున్న విద్యార్థులు ఎటువంటి విపత్కర పరిస్థితిలోనైనా ధైర్యంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.గురువారం రామగుండంలోని సింగరేణి వైద్య కళాశాలలో నిర్వహించిన వైట్ కోట్ సేర్మనీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష జ్యోతి ప్రజ్వలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ వైద్య కోర్సును ఎంపిక చేసుకుని మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన వైద్య కళాశాలలో రామగుండం సింగరేణి వైద్య కళాశాల వద్ద మెరుగైన వసతులు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.సింగరేణి వైద్య కళాశాలలో కమిట్మెంట్ తో పని చేసే ఫ్యాకల్టీ అందుబాటులో ఉందని ఇక్కడ విద్యార్థులకు మంచి టీచింగ్ అందుతుందని అన్నారు.వైద్యులుగా ప్రజలకు మెరుగైన సేవలు అందించే దిశగా నిర్దేశించుకున్న లక్ష్యాలను వైట్ కోట్ సేర్మనీ గుర్తు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.గత 2.5 సంవత్సరాలుగా మీరు చేసిన కృషి ఫలితంగా ఈ రోజు వైట్‌కోట్ సెర్మనీలో పాల్గొంటున్నారని, ఇక్కడ విద్యార్థులు వివిధ ప్రాంతాలు, సామాజిక ఆర్థిక పరిస్థితుల నుంచి వచ్చిన వారు ఉన్నారని, ప్రతి ఒక్కరికి ప్రత్యేకమైన కృషి ఉందని అన్నారు.సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ గత 4 సంవత్సరాలుగా ఉన్నతమైన సేవలు అందిస్తుందని, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తూ రాష్ట్రంలోనే అత్యుత్తమ వైద్య కళాశాలగా తీర్చిదిద్దే దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే 4,5 సంవత్సరాలు మీ జీవితంలో చాలా కీలకం కాబోతుందని,అనేకసార్లు నిరుత్సాహపడే పరిస్థితులు రావచ్చని, ఒత్తిడి పెరగవచ్చని, ఎటువంటి పరిస్థితుల్లోనూ నమ్మకం ఆత్మవిశ్వాసం కోల్పోవద్దని, గత రెండున్నర సంవత్సరాలుగా చూపించిన ధైర్యం భవిష్యత్తులోనూ కొనసాగించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్, డాక్టర్ లావణ్య, డాక్టర్ ప్రదీప్‌చంద్ర, డాక్టర్ భానులక్ష్మి, డాక్టర్ ఫరీద్, డాక్టర్ అనూష, డాక్టర్ రాజు, డాక్టర్ శిరీష , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ప్రచారానికి తరలి వెళ్లిన ఏఎంసీ చైర్మన్ తిరుపతి



**రుద్రంగి అక్టోబర్ 30 (జనం సాక్షి )**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యు లు ఆది శ్రీనివాస్ ఆదేశం మేరకు రుద్రంగి మార్కెట్ కమిటీ చైర్మన్ చేలుకల తిరుపతి,నాయకులు దయ్యాల శ్రీనివాస్,అక్కెనపల్లి శ్రీనివాస్ తదితరులు హైదరాబాద్ తరలి వెళ్లారు.ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి మాట్లాడుతూ... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనలో అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని జూబ్లీ హిల్స్ ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో విజయం సాధిస్తారన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం వితరణ



**రామగుండం, జనంసాక్షి** :అంతర్గాం మండలంలోని మొర్మూర్ గ్రామానికి చెందిన ఎం డీ సర్వర్ ఇటీవల అకాల మరణం పొందాడు. కాగా అదే గ్రామానికి చెందిన జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రచార కార్యదర్శి జూల లింగయ్య. అమ్మ భగవాన్ సేవాసమితి అధ్యక్షులు పెసరి శంకర్ లు బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి. కుటుంబ సభ్యులను ఓదార్చి 25కిలోల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో జూపాక నారాయణ. ఎం డీ సజ్జు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఆడుకుంటాం

## మనాలి-ఠాకూర్



**రామగుండం, జనంసాక్షి** : రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న అకాల వర్షాలతో తడిసిన దాన్యం. తడిసిన పంటలను పరిశీలించారు.నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని.రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ రైతులకు భరోసా కల్పించారు.గురువారం అంతర్గాం మండలంలోని పొట్యాల గ్రామంలో పర్యటించి వర్షాలతో నష్టపోయిన రైతులను పరామర్శించి మాట్లాడారు.ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాఖాన్ సింగ్ రైతులకు ఎల్లవేళలా అండగా ఉంటాడని ఆమె అన్నారు. అలాగే మండలంలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ను సందర్శించి. అధికారుల ద్వారా నీటి ఉధృతి తదితర విషయపై చేర్చించి ఎల్లంపల్లి ప్రాజెక్టు లోకి వరద నీరు అధికంగా వస్తున్న నేపథ్యంలో గోదావరి దిగువన ప్రజలు గోదావరి నీటికి దూరంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# నూతన ఎంపీడీవోను సన్మానించిన కారోబార్లు



మంథని, (జనంసాక్షి) : పెద్దపెల్లి జిల్లా కమాన్ పూర్ మండలానికి కొత్తగా వచ్చి బాధ్యతలు చేపట్టిన ఎంపిడిఓ ప్రియాంక ను మర్యాదపూర్వకంగా కలిసి కమాన్పూర్ మండల కరోబార్ల సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కారోబార్ల సంఘ మండల అధ్యక్షులు బర్ల భూమయ్య ,మంగ సంతోష్, రాచకొండ భీమరాజు, బూస సాకేత్, దుర్గం రాజు, సాగర్ల నరేష్ ,అగ్గిమల సతీష్ ,మేడ గోన శ్రీనివాస్ ,నల్లవెల్లి సత్యనారాయణ, ఓదెలు, మరాల రమేష్, ఇరుగురాల శంకరయ్య, మండల విజేందర్రెడ్డి అన్ని గ్రామ పంచాయతీల కారోబార్లు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తి దారుల సంఘాల నిర్వహణపై అవగాహన

సదా శివనగర్ అక్టోబర్ 30 (జనం సాక్షి)సదాశివ నగర్ రైతు ఉత్పత్తిదారుల సంఘ నిర్వహణపై అవగాహన నిర్వహించినట్లు సదాశివ నగర్ సహకార సంఘాల అధ్యక్షులు గురువారం తెలిపారు. తెలంగాణ సహకార యూనియన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా సహకార శాఖ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కేంద్ర బ్యాంకు ప్రాథమిక సహకార సంఘాల సభ్యులకు స్టాపుకు రైతులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ భూక్య వెంకన్న అసిస్టెంట్ రిజిస్టర్ భూమయ్య వారు రైతులకు రైతు ఉత్పత్తుల పైన అవగాహన కల్పించినట్లుత తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ భూసారావు శ్రీనివాస్ అవగాహన కల్పించారు. పోటీ మార్కెట్, ప్రభుత్వ విధానాలు, చెస్ సర్వే నాబార్డ్ స్కీం, ఫాన్స్ నిర్వహణ వ్యవహారాలు ,ప్రభుత్వం తరుపున మద్దతు ,సాంఘిక ఆర్థిక సిద్ధాంతాల, ఆదాయ సంపార్జన ,ఎఫ్ పి ఓ ఉపయోగాలు చట్టపరంగా నిర్వహించిన సమావేశాలు, స్కిల్ ఇండియా డెవలప్మెంట్, సభ్యుల అవసరాలు, వ్యాపారం చేసే విధానమైనవిగా ఉన్నాయా లేదా గమనించాలని ఎఫ్ పిఓ పరిధిలో వ్యాపార లాభాల సౌమ్పార్జన ఉన్న వనరులు సద్విని యోగం చేసుకోవాలని అన్నారు .పదివేల ఎఫ్ ఎఫ్ సి ఓ ల ఏర్పాటుకు సన్నహం చేస్తున్న విషయం ఫార్మర్ మాస్టర్ ఎం ఐ ఎస్ ఫోర్టర్ అఫ్ లోడ్ ,సీల్ లైసెన్స్, ఫర్టిలేజర్ లైసెన్స్ ,ఫేస్టిసైడ్ లైసెన్స్, పిఎసియస్ రిజిస్ట్రేషన్ ,సర్టిఫికెట్ తదితర దృవపత్రాలు ఉండాలని తెలిపారు. ఈకార్యక్రమంలో పిఎసియస్ చైర్మెన్ లు కమలకర్ రావు , గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సిఐటియు నాయకులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (జనం సాక్షి)**వాటర్ వర్క్స్ విభాగం సిఐటియు కమిటీ వేసినందుకుగాను కమిషనర్ రాజేందర్ రెడ్డికి మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం ఇవ్వడం అలాగే వాటర్ వర్క్స్ లో లీకేజ్ టీం లో పనిచేస్తున్న వారికి పనిముట్లు ఇవ్వాలని మరియు మోటార్ టీం వారికి సరిపడా మందిని కూడా ఇవ్వాలని ఎలక్ట్రీషన్ వారికి కటింగ్ ప్లేయర్లు టెస్టర్లు స్క్రూ డ్రైవర్లు సేఫ్టీ వస్తువులు ఇవ్వాలని అలాగే రైన్ కోట్స్ గొడుగులను తొందర్లోనే పంచాలని చెప్పడం జరిగింది నెలకు రెండు లీవ్స్ సంవత్సరానికి 15 క్యాజువల్స్ లీవ్స్ ఇవ్వాలని డిమాండ్ చేయడం జరిగింది. వీటికి సానుకూలంగా స్పందిస్తూ నిచ్చెనలు కూడా ఇవ్వాలని కోరడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి ఇట్టి కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాజనర్సు ఆధ్వర్యంలో అధ్యక్షులు అయ్యాజ్ బేగ్ ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు, వై రాజు, సాయి, ప్రధాన కార్యదర్శి పి ప్రభాకర్, సలహాదారు అన్నేపల్లి శ్రీనివాస్ సభ్యులు సంజీవ్, ఆనంద్, తదితరులు కలవడం జరిగింది.

# రుద్రంగి పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి




**రుద్రంగి అక్టోబర్ 30 ( జనం సాక్షి)**వార్షిక తనిఖీల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి పోలీస్ స్టేషన్ను వేములవాడ అడిషనల్ ఎస్పీ శేషాద్రిని రెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌పరిధిలో ఏ తరహా కేసులు ఎక్కువ నమోదవుతు న్నాయని అడిగి తెలుసుకున్నారు,ఎక్కువగా నమోదవుతున్న కేసుల గురించి కంపారిటివ్ స్టేట్మెంట్ ను పరిశీలించి,అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను,గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను,రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ...విధినిర్వహణలో అధికారులు సిబ్బంది పోటీపడి విధులు నిర్వహించాలని అంకిత భావంతో విధులు నిర్వహించే వారికి రివార్డులు,అవార్డులు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.వర్టికల్ వారిగా అధికారులు సిబ్బంది విధులు నిర్వహించాలని, ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.విలేజ్ పోలీస్ అధికారి వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించి ప్రజలకు అందుబాటులో ఉంటూ సమగ్ర సమాచారాన్ని సేకరిస్తూ, డయల్100,గల్ఫ్ మోసాలు,సైబర్,సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు అంశాల మీద అవగాహన కల్పింస్తు,గ్రామల్లో నెలకొన్న సమస్యలపై ఆరా తీయలన్నారు. యువత మీ చుట్టూ ఉన్న పరిసరాల్లో గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు అమ్ముతున్నటుగా తెలిస్తే వెంటనే పొలుసులకు సమాచారం అందించాలని కోరారు.యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు అలవాటు పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో,సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ శ్రీనివాస్,ఏఎస్ఐ గంగరాజు, హెడ్ కానిస్టేబుల్ పద్మారావు, భాస్కర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అకాల వర్షంతో ఉమ్మడి మేడిపల్లి మండలం రైతులకు అపార నష్టం



**ఉమ్మడి మేడిపల్లి,అక్టోబర్ 30 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లాలోని మేడిపల్లి మండలం నూతనంగా ఏర్పడిన భీమారం మండలాల్లో వచ్చిన అకాల వర్షాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతకు వచ్చిన వరి పైర్లు వర్షానికి క్రింద పడిపోయి, అలాగే కళ్లాలపైనా, కొనుగోలు కేంద్రాలపైనా ఆరబెట్టిన ధాన్యం, మొక్కజొన్న కంకులు,మొక్కజొన్నలు మొలకలు వచ్చి రైతుల ఆవేదనను, తమ ఆరుగాల కష్టాన్ని చూసి వరనుడి నష్టానికి చేతికి వచ్చిన పంట వర్షార్పణం కావడంతో అన్నదాతలు కన్నీరుమున్నీరవుతున్నారు. అకాల వర్షాల వల్ల ఉమ్మడి మేడిపల్లి మండలంలో వందలాది ఎకరాల్లో వరి పంట, మొక్కజొన్నలు దెబ్బతినీ తమ బాధని ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఆవేదనని వ్యక్తం చేసుకుంటున్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబెట్టిన ధాన్యం, మొక్కజొన్నలు వర్షం నీటిలో కొట్టుకుపోగా మిగిలిన తడిసిన ధాన్యం కొంటారో కొనరో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది వెంటనే గ్రామాల్లో పర్యటించి, పంట నష్టాన్ని సమగ్రంగా అంచనా వేసి, వాస్తవ నివేదికను ప్రభుత్వానికి అందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. తీవ్రంగా నష్టపోయిన రైతులు ప్రస్తుతం ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు. వర్షం వల్ల నష్టపోయిన పంటకు తక్షణమే నష్ట పరిహారం అందించాలని అలాగే తడిసిన ధాన్యాన్ని, మొక్కజొన్నలు,మొలకెత్తిన వాటిని కూడా ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు.

# అంగన్వాడీ తనిఖీ చేసిన సూపర్వైజర్ స్వప్న



**ముత్తారం అక్టోబర్ 30(జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రంలోని అంగనవాడీ కేంద్రాన్ని అంగన్వాడీ సూపర్వైజర్ స్వప్న గురువారం తనిఖీ చేశారు. అంగ న్వాడీలోని రికార్డులు,స్టాక్ రిజిష్టర్లు తనిఖీ చేసి, పిల్లలు నాణ్యమైన ఆహారం అందించాలని అంగన్వాడీ టీచర్ కు అంచించారు. అనంతరం అంగన్వాడీ పాఠ శాల ముందు వర్షానికి నీరు నిలిచిపోవడంతో నీటిని పంపించారు..ఈసమస్యపైఅధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఎన్ఎస్‌యుఐ డివిజన్‌కో ఆర్డినేటర్‌గా సాయి



**ముత్తారం అక్టోబర్ 30(జనంసాక్షి)** ఎన్ఎస్ యూఐ మంథని డివిజన్ కో ఆర్డినేటర్ గా ముత్తారం మండలం ఖమ్మం పల్లి గ్రామానికి చెందిన గంజి సాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.గురువారం హైదరాబాద్ లో ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షుడు యడవల్లి వెంకట స్వామి కో ఆర్డినేటర్ ఎంపిక చేసినట్టు తెలిపారు.ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ నా పై నమ్మకంతో మంథని డివిజన్ కో ఆర్డినేటర్ గా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి,రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబుకు, శ్రీను బాబుకు తోపాటు ఎన్ఎస్ యుఐ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నవంబర్ 1న దళితులు చలో హైదరాబాద్



**కథలాపూర్,అక్టోబర్ 30, (జనం సాక్షి)** ఎం,ఆర్, పి,ఎస్. అధినేత, “పద్మ శ్రీ. మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకుకథాలాపూర్ మండల కేంద్రంలో ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి, ఆర్. గవాయ్ పై జరిగిన దాడికి ఇప్పటికి కేసు నమోదు చేయకపోవడాన్ని నిరసిస్తూ నవంబర్ 1న హైదరాబాద్ లో నిర్వహిస్తున్న లిదళితుల ఆత్మ గౌరవ నిరసన ర్యాలీలి కార్యక్రమానికి మండలములోని అన్ని గ్రామాల నుండి దళితులంతా తరలి రావాలని కోరారు, సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నినించారు, దళితుల ఆత్మ గౌరవం, ఆస్థిత్వాన్ని కాపాడుకోవడం చేపట్టే ర్యాలీ కి పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున పాల్గొని దళితుల సత్తా చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఎం ఆర్ పి ఎస్. అధికార ప్రతినిధి కసవత్తుల లక్ష్మి రాజం,ఎం,ఆర్,పి,ఎస్. మండల అధ్యక్షులు లిమారం పెల్లి వినోద్ మాదిగ ఎం,ఎస్, ఎఫ్.విద్యార్థి విభాగం గజ్జెల దశ కుమార్ సేనిగరపు గౌతం నవదీప్ సాయి రఘు సర్వాన్ నరేష్ రిషి తదితరులు పాల్గొన్నారు..

# నీట మునిగిన పంట పొలాలు

**ముత్తారం అక్టోబర్ 30(జనంసాక్షి)** తుఫాన్ కారణంగా గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలతో వాగులు చెరువులు వరద నీటితో పొంగిపొర్లుతున్నాయి.ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ సమీపంలో గల వాగు ఉధృతంగా ప్రవహించడంతో పంట పొలాలు నీట మునిగాయి.ఈ వాగుకు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వరద చేరుకోవడంతో వాగు సమీపంలో గల రైతులు తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఏర్పడింది.చెరువుల కింద నాట్లు వేసిన వరి పొలాలు పూర్తిగా వరద నీటితో మునిగిపోయాయి.అదేవిధంగా పత్తి పంటలోకి వరద నీరు ప్రవహించి పంట భూముల్లో నీళ్లు నిలిచి చెరువులను తలపిస్తున్నాయి.భారీ వర్షాలకు పంటలకు 100 ఎకరాల నష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయిన పంటలకు అంచనా వేసి పరిహారం చెల్లించాలని రైతుల కోరుతున్నారు.





# ధాన్యం కుప్పలకు మీరు రావడంతో తూముల ద్వారా నీరు వదిలిన రైతులు

**ముస్తాబాద్ అక్టోబర్ 30 (జనం సాక్షి)**ప్రభుత్వం రైతులకు అండగా ఉండాలని ఆదేశాలు జారీ చేసిన బేకధర్ చేస్తూన అధికారులు మాత్రం పట్టించుకోవడంలేదని ఆవునూరు గ్రామస్తులు రైతులు ఆరోపిస్తున్నారు. చెరువు పక్కన ఉన్న ఐకెపి కొనుగోలు కేంద్రానికి నీరు చేరడంతో అప్రమత్తమై నా రైతులు వెంటనే చెరువు నుండి తూముల ద్వారా నీటిని కిందికి ఇవ్వడం జరిగింది. రైతులు. అప్పుడు రైతులు ఊపిరి పీల్చుకోవడం జరిగింది. వెంటనే సంఘటన స్థలానికి స్థానిక ఎమ్మార్వో రామచంద్రం చేరుకొని పరిశీలించి. ప్రమాద స్థాయి వరకు ఉన్న నీటిని తరలించాలని ఆదేశించారు. రైస్ మిల్ నిర్వాహకులతో ఎమ్మార్వో మాట్లాడి వెంటనే లారీడ ద్వారా కొనుగోలు కేంద్రం నుండి వడ్లను తరలించాలని రైస్ మిల్ నిర్వాహకులతో ఎమ్మార్వో మాట్లాడి వెంటనే లారీడ ద్వారా తరలించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గుండం నరసయ్య. ఏనుగు వేణు. బిజెపి మల్ల అధ్యక్షులు సౌల క్రాంతి కుమార్. నక్క దాసరి రవి. రామ్ రెడ్డి బాల్రెడ్డి రైతులు పాల్గొన్నారు

# గ్రీన్ ఫీల్డ్ పనులు అడ్డుకున్న రైతులు

**ముత్తారం, అక్టోబర్ 29(జనం సాక్షి)**ముత్తారం మండలం కేసనపల్లి గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద జరుగుతున్న గ్రీన్ ఫీల్డ్ హైవే పనులను స్థానిక రైతులు గురువారం అడ్డుకున్నారు.తమకు తగిన పరిహారం అందించకుండానే పనులు ప్రారంభించకూడదని వారు స్పష్టం చేశారు. డబ్బులు చెల్లించకుంటే రోడ్డుపై ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ ముత్తారం, ఎస్సై రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకొని రైతులను సముదాయించారు. గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోయిన వారికి మార్కెట్ ధర ప్రకారం న్యాయమైన పరిహారం అందేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్తామని తహసీల్దార్ తెలిపారు. అలాగే ఉద్యాన, వ్యాపార పంటలకు బోర్లు కోల్పోయిన రైతులకు తగిన పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఆర్ఐ నరేన్,ఏఎస్సై, రెవిన్యూ జి పివో లతోపాటు తదితరులు పాల్గొన్నారు



# వరి ధాన్యంకొనుగోలు కేంద్రాలను పరిశీలించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు

## రెడ్డబోయిన గోపి



**గంభీరావుపేట అక్టోబరు 30 (జనం సాక్షి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట్ మండలంలోని ఐకెపి వద్ల కొనుగోలు కేంద్రంను సందర్శించిన బిజెపి రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతి రెడ్డి వివిధ మండలాల అధ్యక్షులు రేపాక రామచంద్రం రెడ్డి కోడె రమేష్ గార్లతో కలిసి పరిశీలించారు బాధిత రైతులను కలిసి వారితో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ పది రోజుల క్రితం వద్లు కొనుగోలు కేంద్రాలు ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటికీ ఇప్పటివరకు కురిసిన అకాల వర్షం కారణంగా వరి ధాన్యం కుప్పలు పూర్తిగా తడిసినందున వాతావరణం కూడా రైతులకు అనుకూలంగా లేదు కాబట్టి మ్యాచర్ కండిషన్ లేకుండా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని రైతులకు నష్టం కాకుండా చూడాలని అదేవిధంగా కలెక్టర్ బాధ్యత తీసుకోవాలి రైస్ మిల్లర్లతోటి మాట్లాడాలి మాచర్చు పట్టించుకోకుండా రైతులందరికీ న్యాయం చేసే విధంగా తొందరగా కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి ఇక్కడ పారాబైల్డ్ రైస్ కనుక తప్పకుండా రైతులందరికీ న్యాయం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా రైతులకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తాను ఇవ్వలేదు మరియు రైతులకు పాలిథిన్ కవర్లు అందించాలని రైతులను విస్మరించకూడదని రైతుల పక్షాన కోరుతున్నామని తెలిపారు అదేవిధంగా ఈ లారీల సమస్యను కూడా ఎవరైతే టెండర్ చేశారో వాళ్లు పంపితే గాని లారీలు వచ్చే పరిస్థితి లేదు దానివల్ల కూడా రైతులకు ఆలస్యం అవుతుంది కనుక రైతులందరికీ న్యాయం చేసే విధంగా ఈ మాచర్చు ఒకటి రైస్ మిల్లర్ల మీద ఒత్తిడి చేసి తొందరగా కొనుగోలు చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు

ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ నాయకులు గంట అశోక్ నాగరాజు గౌడ్ మహేష్ యాదవ్ డాక్టర్ సత్యనారాయణ రవీందర్ సత్యనారాయణ సర్వోత్తమ్ శ్రీశైలం వాజిద్ హుస్సేన్ దేవేందర్ యాదవ్ నర్సింలు దేవరాజు శ్రీకాంత్ ప్రశాంత్ రాకేష్ సాయి కిరణ్ నర్మల సాయి దేవేందర్ నాయక్ రవీందర్ నాయక్ నరేష్ రాజేష్ నరేష్ నవీన్ సంతోష్ చారి శేఖర్ వెంకటేష్ రెడ్డి గురుక మోహన్ శ్రీశైలం ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ, బిఎడ్ ,ఐటిఐ కళాశాలల బంద్ విజయవంతం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (జనం సాక్షి)**పెండింగ్ లో ఉన్న 8 వేలకోట్ల ఫీజు రియంబర్స్ మెంట్ ,స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఎనిమిది వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డిగ్రీ , పీజీ, బిఎడ్ ఐటిఐ కళాశాలల బంద్ గురువారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ముదాం అరుణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయమంటే ప్రైవేటు యాజమాన్యాలను విజిలెన్స్ దాడుల ద్వారా బ్లాక్మెయిల్ చేస్తుందని అన్నారు. విద్యార్థులపై రాష్ట్ర ప్రభుత్వం కపట ప్రేమ చూపిస్తూ రెండు సంవత్సరాలుగా విద్యార్థులకు మొండి చేయి చూపిస్తుందని అన్నారు. అదేవిధంగా గతంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా విద్యార్థులు విస్మరించిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విద్యార్థులను పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వట్లేదని దానివల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, కావున త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మద్యానికి మంత్రిని నియమించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ దేశ భవిష్యత్తును మార్చే విద్యా శాఖకు మాత్రం మంత్రిని కేటాయించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే ఎనిమిది వేల కోట్ల పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బంద్ ని విజయవంతం చేసిన కళాశాల యాజమాన్యాలు విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాహుల్, మణికంఠ, నవీన్, నితిన్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి అతీతంగా శివాలయంలో అన్నప్రసాద వితరణ



**జమ్మికుంట,అక్టోబర్30 (జనం సాక్షి)** : మతాలు వేరయినా దేవుడు ఒక్కడే పూజించే విధానం వేరైనా ప్రార్థన ఒక్కటే ఎవరు తిన్నా ఆ అన్నమే ఎవరు తాగినా ఆ నీళ్లే మంచి మనసు ఉండాలి కానీ స్వీకరించే మనస్సులు చాలా ఉన్నాయని నిరూపించిన ఘటన జమ్మికుంట లో చోటు చేసుకుంది. జమ్మికుంట పట్టణంలోని బొమ్మలగుడి శివాలయంలో ముస్లిం కుటుంబానికి చెందిన మహమ్మద్ భాను,ఉస్మాన్ ల కూతురు అస్మా 23 జన్మదినం సందర్భంగా అన్నపూర్ణ సేవ సమతి ఆధ్వర్యంలో నిర్వహించే అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాను 200మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ తమ కూతురు అస్మా జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం 10మందికి అన్నదానం వారమని అస్మా ప్రస్తుతం ఉన్నత చదువుల కోసం లండన్ లో చదువుతోందని ఆమె కోరిక మేరకు పేదలకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. దేవుడు అందరికీ వివిధ రూపాల్లో దర్శనం ఇస్తారని హిందూ ముస్లింలు అనే బేధం మనం ధరించే వేషానికే దుస్తులకు తప్ప. మనసుకు కాదని అందరం ఒక్కటే అందరి దేవుడు ఒక్కడేనని శివుడు,అల్లా అయిన మనం చేసే పూజని బట్టి సంతృప్తిని ఇస్తుందని తెలిపారు. కుల మతాలకు అతీతంగా పేద ప్రజలకు భోజనం ఏర్పాటు చేసి మతసామరస్యాన్ని చాటిన ముస్లిం కుటుంబం ను హాజరైన భక్తులు ఆశీర్వదించారు.. ఈ సందర్భంగా అన్నప్రసాద వితరణ చేసిన భాను కుటుంబాన్ని అన్నపూర్ణ సేవా సమితి భక్తులు, సభ్యులు భాను ని శాలువతో సత్కరించి కులమతాలకు అతీతంగా అన్న ప్రసాద వితరణ చేసినందుకు గాను అభినందించారు. అలాగే అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం చిదురాల నిశాంత్ పుట్టినరోజు సందర్భంగా కృష్ణమూర్తి – రాధిక, కొమురవెల్లి వేదాన్ష్ పుట్టినరోజు సందర్భంగా స్వాతి – మురళీకృష్ణ, మహమ్మద్ అస్మా పుట్టినరోజు సందర్భంగా భాను – ఉస్మాన్ అన్న ప్రసాద వితరణ చేసినట్లు అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు తెలిపారు.

# మున్సిపల్ లో దివ్యాంగులకు ఇంటర్వ్యూలు



**ఆర్మూర్, అక్టోబర్ 30(జనం సాక్షి):** ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకం కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు మున్సిపల్ కమిషనర్ రాజు, ఐసిడిఎస్ సూపర్ వైజార్ సునంద, మెప్మా టిఎంసి ఉదయశ్రీ ఇంటర్వ్యూలు నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయంలో గురువారం దివ్యాంగులకు ఇంటర్వ్యూ జరిగాయి. 2024 – 25 సంవత్సరానికి సంబంధించిన దివ్యాంగుల ఆర్థిక పునరావాస పథకాన్నీ అమలు చేయడానికి గాను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలో 101 దరఖాస్తులకు గాను 64 మంది దివ్యాంగులు తాము దరఖాస్తు చేసుకున్న పత్రాలతో హాజరయ్యారు. ప్రభుత్వం నిర్దేశించిన నియమనిబంధనలను అనుసరించి మంజూరు అయిన యూనిట్లను అర్హులైన దివ్యాంగులను ఎంపిక చేస్తామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా సీఓ రాజలింగం, ఆర్పీలు, దివ్యాంగులు హాజరయ్యారు.

# షబ్బీర్ అలీ గారికి మంత్రి పదవి ఇవ్వాలి

### కామారెడ్డి జిల్లా అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకరించాలి

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (జనం సాక్షి)**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ కి మంత్రి పదవిని ఇచ్చి కామారెడ్డి జిల్లా అభివృద్ధికి సహకరించాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కామారెడ్డి అభివృద్ధి కోసం పాటుపడ్డ వ్యక్తి షబ్బీర్ అలీ అని 15 సంవత్సరాల నుండి కామారెడ్డి అభివృద్ధికి లేక ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని కనీసం విద్యార్థుల కోసం ఉన్నత విద్యాసంస్థలు లేనటువంటి జిల్లాగా కామారెడ్డి నిలిచిపోయిందని, అభివృద్ధి పనులకు నిధులు లేక ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సమస్యలకు పరిష్కారం జరగాలంటే షబ్బీర్ అలీ కి మంత్రి పదవి ఇవ్వడం ద్వారానే సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీ కేంద్ర అధిష్టానం గుర్తించాలని,మంత్రి పదవి వచ్చే విధంగా ముఖ్యమంత్రి కృషి చేయాలని అన్నారు.

# పోషకాహారం ప్రతి కుటుంబ ఆరోగ్యానికి పునాది

### మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్



**రాయికల్ అక్టోబర్ 30 (జనం సాక్షి):** రాయికల్ పట్టణంలోని ఇటిక్యాల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన జయ న్యూట్రిషన్ సెంటర్ ను మున్సిపల్ కమిష నర్ మనోహర్ గౌడ్ గురువారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ు "ప్రతి కుటుంబం ఆరోగ్యం గా ఉండాలంటే సమతుల్యమైన పోషకా హారం అత్యంత అవసరం. చిన్నపిల్లలు, గర్భిణీ స్త్రీలు, వృద్ధులు మరియు యువతకు సరైన ఆహారపు అలవాట్లు పెంపొందించడంలో న్యూట్రిషన్ సెంటర్లు కీలక పాత్ర పోషిస్తాయి" అని, న్యూట్రిషన్ సెంటర్ ద్వారా ప్రజల్లో పోషకాహారంపై అవగాహన పెంచేందుకు నిర్వాహకులు కృషి చేయాలని సూచించారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలి కోసం తగిన వ్యాయామం, నీటి వినియోగం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం అవసరమన్నారు. న్యూట్రిషన్ సెంటర్ నిర్వాహకురాలు తీగుల్ల జయసుధ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యాభివృద్ధి లక్ష్యంగా ఈ కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూట్రిషన్ ప్రతినిధులు మీనారావు ,నరేష్,అతిథి బాలె శేఖర్డ్, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ విజయవంతం చేయండి

## జగిత్యాల ఎస్పీ పిలుపు

**కథలాపూర్ అక్టోబర్ 30 (జనం సాక్షి)**భారతదేశ ఉక్కు మనిషి , స్వాతంత్ర తొలి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కథలాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని తేదీ 31-10-2025 రోజున ఉదయం 6:00 కు కు సిరికొండ బస్టాండ్ నుంచి కథలాపూర్ బస్టాండ్ వరకు 2 కిలోమీటర్స్ రన్ నిర్వహించబడుతుంది. కావున యువకులు భారీ సంఖ్యలో పాల్గొని 2 కిలోమీటర్లు రన్ విజయవంతం చేయగలరు. కథలపూర్ పోలీస్ శాఖ తెలియజేయడం జరిగింది.

# సైదాపూర్ మండలంలో వరద ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి పొన్నం ప్రభాకర్



సైదాపూర్ అక్టోబర్ 30 (జనం సాక్షి) సైదాపూర్ లో బుధవారం కురిసిన భారీ వర్షానికిసైదాపూర్ నుండి హుజురాబాద్ వెళ్ళే రోడ్డు పై నుండి వరద ప్రవాహం పోతుం డటంతో పోలీసులను అప్రమత్తం చేశారు..సైదాపూర్ వరద వస్తున్న ప్రాంతంలో హైలెవల్ బ్రిడ్జి మం జూరు చేస్తామని హామీ ఇచ్చారు..అనంతరం వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలిం చారు..తమ ధాన్యం వరద దాటికి పూర్తిగా కొట్టుకుపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు..నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు..తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు..కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానాజీ వకడే , లక్ష్మి కిరణ్ , సిపి గౌస్ ఆలం , సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ ,ఇతర ముఖ్య నేతలు,అధికారులు

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**వీణవంక అక్టోబర్ 30 (జనం సాక్షి)** వీణవంక మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన సుకాసి నరేష్ (35) సంవత్సరాలు ఇతనికి వివాహం జరిగి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా మద్యానికి బానిస అయ్యి కుటుంబాన్ని పట్టించుకోకపోవడంతో భార్య పిల్లలు అతన్ని వదిలేసి భార్య పుట్టింటికి వెళ్ళింది.అప్పటినుండి ఊర్లో,ఇంట్లో వాళ్ళతో మద్యం తాగి తరచుగా గొడవ పెట్టుకోవడం చేసేవాడు. 28.10.25 మంగళవారం రోజున సుమారు రాత్రి 9 గంటల సమయంలో సుకసి నరేష్ బాగా మద్యం సేవించి అతని అన్న అయినా సుకసి సురేష్ కి ఫోన్ చేసి విపరీ తంగా తిట్టగా సుకాసి సురేష్ వచ్చి ఎందుకు తిడుతున్నావని నరేష్ ను నెట్టివేయగా నరేష్ బండ పై పడి తలకు తీవ్ర గాయాలయి రక్త గాయాలు కాగా వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స పొందుతూ గురువారం ఉదయం నరేష్ మృతి చెందగా నరేష్ తండ్రి సుకసి రామయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ లు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# పౌరహక్కుల కుల దినోత్సవంని కిఅధికారులు కరువు



**ముస్తాబాద్ అక్టోబర్ 30( జనం సాక్షి)**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్ర ంలో అంటరానితనాన్ని లేకుం టే చేయాలనే ఒక సంకల్పంతో ప్రభు త్వాలు ప్రతి గ్రామంలో నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు జారీ చేస్తున్న మండలంలో ఉన్నట ంవంటి అధికారులు పట్టించు కోవడంలేదని దళిత సంఘాల నాయకులు పెద్దిగారు శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 16 శాఖలకు సంబంధించిన మండల స్థాయి అధికారులు గ్రామస్థాయిలో పాల్గొని దళితులు జరుగుతున్నటువంటి అన్యాయాన్ని అరికట్టడానికి అధికారులు దళితులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉంది కానీ దాని పక్కదారి పట్టించడానికి అధికారులు పనిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధించిన అధికారులు ఈ పద్ధతి మార్చుకోకపోతే తగిన గుణపాఠం చెప్తామని హెచ్చరించారు.

# రన్ ఫర్ యూనిటీ విజయవంతం చేయండి

## మేడిపల్లి ఎస్సై మండల ప్రజలకు పిలుపు

**మేడిపల్లి,అక్టోబర్ 30 (జనంసాక్షి):** జగిత్యాల జిల్లా ఉమ్మడి మేడిపల్లి మండలంలో జరిగే ఈ కార్యక్రమాన్నిభారతదేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారతదేశ తొలి హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని మేడిపల్లి పోలీసుల ఆధ్వర్యంలో 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మేడిపల్లి ఎస్సై పత్రికాముకంగా తెలియజేశారు.ఈ కార్యక్రమాన్నితేదీ: 31-10-2025 శుక్రవారం ఉదయం 5:30 గం:ని లకు2.5 కిలోమీటర్ల దూరంరన్ మార్గం ఉంటుందనిఈ పరుగు అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి ప్రారంభమై, కట్లకుంట్ల రైల్వే బ్రిడ్జి దగ్గర ముగియునని తెలియజేశారు.పేరు నమోదు, వాటి సౌకర్యాల గూర్చి తెలుపుతూ,ఈ 'రన్ ఫర్ యూనిటీ' లో పాల్గొనదలిచిన వారు క్రింద నెంబర్లకు కాల్ చేసి వివరాలను నమోదు చేసుకోవాలని పి సి నాగరాజు9703348251, పి సి సత్యం8712524538,పి సి నరేష్ రైటర్ 9492205731,మేడిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్8712656792, తమ పేర్లను నమోదు చేసుకోవాలని తెలియజేశారు. మేడిపల్లి మండలం యువతీ యువకులు,ప్రజలు అధిక సంఖ్యలో ఈ పరుగులో పాల్గొని "రన్ ఫర్ యూనిటీ" కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని తెలియజేసారు.

# మొక్కజొన్నలు వెంటనే కొనుగోలు ప్రారంభించండి



**సదాశివనగర్ అక్టోబర్ 30 (జనం సాక్షి)**మండ ల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావుడిమాండ్. చేశారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పండించిన మొక్కజొన్నలను కొనుగోలు చేస్తామని ఆధారబాదరుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కానీ ఇంతవరకుగన్ని సంచులు సరఫరా చేయకపోవడంతో కొనుగోలు కేంద్రాల వద్ద కాంటలు ప్రారంభం కాకపోవడంతో రైతులు నరక యాతనం అనుభవిస్తున్నారన్నారు. ఒకవైపు ప్రకృతి కన్నెర్రతో వర్షాలు పడి చేతికొచ్చిన పంట తడిసిపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తుంటే మరోవైపుప్రభుత్వం మాటలు తప్ప చేతలు లేవని దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆరోపించారు. ఇంతవరకు గన్ని సంచులు సెంటర్లకు పంపిణీ చేయకపోవడం చూస్తే కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు పండించిన పంట కొనుగోలు చేయడంలో చిత్తశుద్ధి ఉందా అని ప్రశ్నించారు. రైతులు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆయన ఆరోపించారు .పడుతున్నారని మండలంలోని పలు గ్రామాల్లో మొక్కజొన్న పంటను ఆరబోసి వర్షాలకు తడిసిపోయిన ధాన్యాన్ని స్వయంగా పర్యవేక్షించడానికిసెంటర్లలో ఆయన పర్యటించి రైతుల బాధలు తెలుసుకున్నారు .ఈ విషయమై కొనుగోలు ఎందుకు ప్రారంభించలేదని సిబ్బంది ఫోన్ ద్వారా ప్రశ్నించగా గన్ని సంచులు రానందున తాము కొనుగోలు చేయలేకపోతున్నామని సొసైటీ సిబ్బంది సమాధానం ఇవ్వడం చూస్తే ప్రభుత్వం చెప్పేది ఒకటి ఆచరణలో అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు .ఒకపక్క రైతులు అకాల వర్షాల వల్ల చేతికి వచ్చిన పంట కండ్ల ముందే తడిసి పోవడంతో చేసేదేం లేక కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. అంతేకాకుండా రాత్రింబవళ్లు సెంట్రల్ రా వద్ద కాపలా ఉంటూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంటే ప్రభుత్వము దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా వ్యవహరించడం ఎంతవరకు సమంజసమన్నారు .ఒకవైపు మొక్కజొన్న మరోవైపు వడ్లు కల్లాల వద్ద తడిసిపోయి రైతులు అన్నము రామచంద్ర అంటూ ఆవేదన చెందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి కానీ అధికారులకు చీమకుట్టినట్టు కూడా లేదన్నారు. ఈరోజు భూంపల్లి సెంటర్ ను పరిశీలించగా ఇప్పటివరకు కొనుగోలు ప్రారంభం కాలేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు .తాము కళ్ళల వద్ద ధాన్యం తెచ్చి 15 రోజులైనా ప్రభుత్వం కొనుగోలు ప్రారంభించడం లేదన్నారుప్రకటించడం తప్పక్షేత్రస్థాయిలో కొనుగోలు చేయడం లేదని రైతుల ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తప్పని పరిస్థితుల్లో 1800 కింటల్ చొప్పున మధ్య దళారులకు అమ్ముకొని నష్టపోతున్నామని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు మొక్కజొన్నకు 2400 మద్దతు ధర ప్రకటించిన ప్రభుత్వం కొనుగోలుకు ముందుకు రాకపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని గురవుతున్నారు అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లా యంత్రాంగం రైతుల బాధలను అర్థం చేసుకొని వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సాయ గౌడ్, గైని రమేష్ ,ఇందల్వాయి పందరి, గొల్ల మల్లయ్య, శ్రీనివాస్ మగ్గం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంట్లో దొంగతనం చేసిన నిందితునికి 6 నెలల జైలు శిక్ష విధింపు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 30 (జనం సాక్షి)**నిందితునికి శిక్ష పడేలా కృషి చేసిన అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర,ఫిర్యాదుదారుడు సిద్ధగారి పర్వయ్య, తండ్రి వెంకయ్య, మాల్తుమ్మెద గ్రామం. తన వ్యవసాయ భూమి అమ్మి, అందిన మొత్తంలో నుంచి 1,40,000 తన ఇంట్లోని బీరువాలో ఉంచాడు. తన అత్తగారు అనారోగ్యంతో ఉన్న కారణంగా, కుటుంబ సభ్యులతో కలిసి 22.09.2020 నాడు ఇంటికి తాళం వేసి అత్తగారింటికి వెళ్లి, 24.09.2020 న తిరిగి వచ్చి చూడగా ఇంటి తాళం పగలగొట్టి, బీరువా తెరచి అందులో ఉన్న డబ్బును గుర్తు తెలియని దొంగలు దొంగతనం చేసినట్లు గుర్తించారు. ఇట్టి దొంగతనంపై తేది 25.09.2020 నాడు నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తుప్రారం భించారు.పరిశోధనలో భాగంగా కాలనీవాసులను విచారించినప్పటికీ ఎలాంటి ఆధారాలు లభించలేదు. అనంతరం చుట్టుపక్కల ప్రాంతంలోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలించగా లభించిన ఆధారాల ప్రకారం, ఫిర్యాదుదారుని ఇంటి ప్రక్కన నివసించే పాత నేరస్తుని అయిన పట్నం సాయిలు తండ్రి పోచయ్యపై అనుమానం వచ్చి విచారించగా, ఆయన నేరానికి సంబంధించిన విషయాలు వెల్లడించడంతో నిందితునిగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది.ఇట్టి విషయములో నేరస్తునిపై కోర్టులో అభియోగ పత్రం వేయడం జరిగింది.కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని గౌరవ ఎల్లారెడ్డి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ యం. సుష్మ నిందితునికి 6 నెలల జైలు శిక్ష విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీస్ తరపున వాదన వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ జి. రామకృష్ణ, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన అప్పటి నాగిరెడ్డిపేట్ ఎస్‌హెచ్‌ఓ యం. రాజయ్య, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ జె. రాజశేఖర్, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ ఐఎ. భార్గవ్ గౌడ్, ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీఓ యన్. వినోద్ కుమార్ గార్లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

## ఎల్ ఓ సి మంజూరు

**గంభీరావుపేట అక్టోబర్ 30( జనం సాక్షి):**రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయ కుడు చంద్రమౌళి ఆరోగ్యం బాగా లేదని తెలియ పరచడంతో, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, 2, 75000 ఎల్ఓసి మంజూరు చేసినం దుకు మండల పక్షాన కృతజ్ఞతలు తెలిపామని మండల అధ్యక్షుడు హమీద్ తెలిపారు,



# మంథని ఎంపీడీవో గా శ్రీజ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**మంథని, (జనంసాక్షి) : పెద్దపల్లి జిల్లా**మంథని మండలానికి నూతన ఎంపీ డీవో గా కంకణాల శ్రీజా రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రూప్ 2 ద్వారా సెలెక్ట్ చేసిన కంకనాల శ్రీజా రెడ్డిని జిల్లా కలెక్టర్ మంథని ఎంపీడీఓగా నియమిం చారు. ఎంపీడీఓ, ఈజీఎస్ కార్యాలయ సిబ్బంది ఆమెకు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.మంథని ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ తో పాటు ప్రజాప్ర తినిధులు,జిల్లా మండల అధికారులు, ఉద్యోగులు,ప్రజల సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**
ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సంఘటిత అసంఘటిత రంగ కార్మికులకు రామగుండం నగర కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. భారతదేశంలో కార్మిక వర్గ పోరాటాలకు ప్రతినిధ్యం వహిస్తూ ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న స్థాపించబడింది. స్వతంత్ర సమరయోధులు లాలా లజపతిరాయ్, బాలగంగాధర్‌తిలక్, జవహర్‌లాల్ నెహ్రూ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, వివి గిరితో పాటు ఆనాటి కమ్యూనిస్టు కార్మిక సంఘాల నాయకులైన ఎస్‌ఏ డాంగే, ఇంద్రజిత్ గుప్తా, పార్వతి కృష్ణన్, ఏబీ బర్ధన్, మగ్దూం మొయినుద్దీన్, రాజ్‌బహదూర్ గౌర్, కేఎల్ మహేంద్ర లాంటి పోరాట యోధులు ఏఐటీయూసీకి నాయకత్వం వహించారన్నారు. దేశానికి సంపూర్ణ స్వాతంత్రం ఇవ్వాలని నిన దించిన మొట్టమొదటిసారిగా తీర్మానించిన ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ అని పేర్కొన్నారు. స్వతంత్రానికి ముందు తరువాత కార్మిక హక్కుల కొరకు పోరాడి ట్రేడ్ యూనియన్ చట్టం పారిశ్రామిక సంబంధాల ప్రమాదాల పరిహారాల చట్టం, కనీస వేతన చట్టం, బోనస్ గ్రాట్యుటీ- ఈఎస్ఐ, పి ఎఫ్, బీడీ కార్మికుల చట్టం, భవన నిర్మాణ కార్మికుల చట్టం, గ్రామీణ ఉపాధి హామీ పథకం లాంటి 44 కార్మిక చట్టాలను ఏఐటీయూసీ పోరాడి సాధించింది. రామగుండం నియోజకవర్గంలోని అసంఘటిత రంగాలైన మునిసిపల్, ఆర్ టి సి, ఎన్ టి పి సి, ఆర్‌ఎఫ్‌సిఎల్, మెడికల్, సింగరేణి, భసంత్ నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ, తెలంగాణ పవర్ ప్రాజెక్ట్, శానిటరీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడి, ఆశ, ఏఎన్‌ఎం ఇతర కార్మికులకు హమాలీలకు, భవన నిర్మాణ కార్మికులకు, ఉపాధి హామీ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల వల్ల కనీస కార్మిక చట్టాలైన పిఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, సమాన పనికి సమాన- వేతనం, పనికి తగిన ప్రతిపలం లేని తీవ్రమైన పని ఒత్తిడితో అనేక ఇబ్బందులు ఆటుపోట్లు కార్మిక వర్గం ఎదుర్కొంటుంది. కేంద్రంలో బిజెపి మోడీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ పెద్ద నోట్ల రద్దు చేసి స్వీస్ బ్యాంకుల్లో ఉన్న నల్లధనాన్ని వెనక్కి తీసుకొచ్చి ప్రతి పౌరునికి బ్యాంకు ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తానని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల కల్పన, ప్రతి ఒక్కరికి సొంత ఇల్లు నిర్మాణం, రైతుకు ఆదాయ రెట్టింపు లాంటి బూటక వాగ్దానాలు మోసపూరిత మని తేలిపోయాయి. పూర్తిగా అన్ని రంగాలలో ప్రైవేట్ పరం చేస్తూ ఆదాని, అంబానీలకు వేల కోట్లు కట్టబెట్టి కార్మిక వర్గంపై యుద్ధం చేస్తుంది. 100 సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను వీటిలో ముఖ్యమైన 29 చట్టాలను మార్పిడితో వ్యాపారం సులభతరం పేరుతో పెట్టుబడిదారు లకు ఆదాని, అంబానీలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి కార్మికుల హక్కులను పాలకులు హరించి వేస్తున్నారు. ప్రజలపై నిత్యవసర వస్తువులు పెట్రోల్ డీజిల్ గ్యాస్ లాంటి వస్తువులపై విపరీతంగా ధరలు పెంచి అసంఘటిత కార్మిక రంగం నడ్డి విరుస్తుంది. ప్రభుత్వ రంగంలోని రక్షణ రంగం బ్యాంకులు ఇన్సూరెన్స్, బొగ్గు, ఉక్కు గనులు, రైల్వే, విమానయాన, పోర్టులు పోస్ట్ ఆఫీసులు, బిఎస్ ఎన్ఎల్, ఆయిల్ కంపెనీలు ఓఎన్‌జిఎస్, బిఏఈ, ఇస్రో లాంటి అనేక పరిశ్రమలను ఆదాని, అంబానీలకు అనుకూలంగా నిర్ణయాలు చేస్తూ ప్రైవేట్ పరం చేయబడుతుంది. ఇది యావత్ అన్ని వర్గాల కార్మిక వర్గం గ్రహించాలి. రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతనాల బోర్డు సిఫారసు చేసి ఐదు జీవోలను అమలు చేయకుండా పారిశ్రామికవేత్తల అభిప్రాయాలకు వంత పాడుతుంది. సుమారు 18 సంవత్సరాలుగా అటు కేంద్రంతో




పాటు ఇటు రాష్ట్రంలో షెడ్యూల్డ్ పరిశ్రమలలో కనీస వేతనాలు పెంచబడలేదు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేస్తామన్న ప్రభుత్వం మాట తప్పింది. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి-సమాన వేతనం చెల్లించడం లేదు. ఏఐటీయూసీ రామగుండం నియోజకవర్గంలోని సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులకు వలస కార్మికులకు వీరితో పాటు ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇస్తానన్న 12000 రూపాయలు ఇవ్వాలని ఆటో డ్రైవర్ కార్మికులకు కూడా అండగా ఉండి వారి సౌకర్యాలు ఇతర కార్మిక ఉద్యోగులకు భద్రత ఉపాధి హక్కులకై ఏఐటీయూసీ పోరాడుతుంది. ఏఐటీయూసీ 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించింది. 105 వా ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రామగుండం నియోజకవర్గం లోని అన్ని వర్గాల సంఘటిత అసంఘటిత రంగాల కార్మికులు ఆయా పని స్థలాల్లో బస్తీలలో వారం రోజుల పాటు ఆవిర్భావ దినోత్సవ సభలు సమావేశాలు నిర్వహిస్తూ ఎర్ర తోరణాలతో ఎరుపుమయం చేసి ఏఐటీయూసీ జెండాలు ఎగురవేయాలని ముఖ్యమైన నాయకులకు సీనియర్స్ ని గుర్తించి శాలువా మెమొంటోలతో సన్మానం సత్కారం చేసి ఒక పండుగ వాతావరణంలో ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని జరపాలని కార్మిక వర్గానికి ఏఐటీయూసీ రామగుండం నగర సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు అబ్దుల్ కరీం, శనిగరపు చంద్రశేఖర్‌లు పిలుపునిచ్చారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు

✧ పత్తి సీసీఐకి అమ్మి మద్దతు ధర పొందాలి
✧ పత్తి రైతులు ముందస్తుగా స్లాట్ బుక్ చేసుకోవాలని విజ్ఞప్తి
✧ వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు

**వేములవాడ గ్రామీణం, అక్టోబర్ 30 (జనంసాక్షి):**
వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలోని మూడు కేంద్రాలలో వచ్చే నెల 3 న సోమవారం నుంచి పత్తి కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆధ్వర్యంలో ఈ కొనుగోళ్లు జరుగుతాయని, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరు అవుతారని అన్నారు. ?ఆరు కాలం కష్టపడి పండించిన పత్తి పంటను రైతులు దళారులకు అమ్మి మోసపోకుండా, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు



కేంద్రాలలోనే విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని చైర్మన్ రొండి రాజు సూచించారు. ఈ పత్తి కొనుగోళ్లు వేములవాడ అర్బన్ మండలంలోని నాంపల్లి, సంకెపల్లి, కోనరావుపేట మండలంలోని సుద్దాల కేంద్రాలలో ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ?అయితే, రైతులు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా ఉండటానికి, ముందస్తుగా ఆన్‌లైన్‌లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. స్లాట్ బుక్ చేసుకోవడంలో సమస్యలు ఉంటే, రైతులు సంబంధిత గ్రామాల వ్యవసాయ అధికారులను సంప్రదించి స్లాట్ బుక్ చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు చైర్మన్ వివరించారు. పత్తి రైతులు సోమవారం నుండి నిర్వహించే పత్తి కొనుగోళ్లను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో సామూహిక కార్తీక దీపోత్సవం

**వేములవాడ, అక్టోబర్ 30 (జనంసాక్షి):**
వేములవాడలోని రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక మాసాన్ని పురస్కరించుకుని దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 22 నుండి వచ్చే నెల 20 వరకు సామూహిక కార్తీక దీపోత్సవం కార్యక్రమాలు నిర్వహించబడతాయన్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం తొమ్మిదవ రోజు భీమేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా ఆలయ డి ఈ రఘునందన్ దంపతులు ప్రారంభించారు. భీమేశ్వర స్వామి ఆలయ దేవాలయంలో సేవా సమితి సభ్యులు భక్తి గీతాలు, భజనలతో భక్తులను అలరించారు. కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ సామూహిక కార్తీక దీపోత్సవ కార్యక్రమం ప్రతి రోజూ సాయంత్రం 6:00 గంటల నుండి రాత్రి 8:00 గంటల వరకు సుహాసినీల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించబడుతుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సుహాసినీలకు ఆలయ అర్చకులు, ఆలయ ఉద్యోగులు చేతుల మీదుగా వాయనం పసుపు కుంకుమ అక్షింతలు గాజులు స్వామివారి ఫోటోను అందజేశారు.



## ఆర్‌ఎఫ్‌సీఎల్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలి..

- ఆందోళనలు విరమించడానికి యాజమాన్యం ముందుకురావాలి..

**గోదావరిఖని, జనంసాక్షి :**



గత రెండు రోజులుగా ఆర్‌ఎఫ్‌సిఎల్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ఆందోళన చేస్తున్నప్పటికీ యాజమాన్యం పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరించడం సరైందికాదని సిఐటియు పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి అన్నారు. చట్టబద్ధంగా వారికి రావాల్సిన హక్కులన్నింటిని కల్పించాల్సిన బాధ్యత ఆర్‌ఎఫ్‌సీఎల్ యాజమాన్యానికి ఉన్నదని గుర్తు చేశారు. యాజమాన్యం బాధ్యతను విస్మరించడం వల్లనే ఆర్‌ఎఫ్సిఎల్‌లో ఆందోళనలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ ఆందోళనలకు పూర్తి బాధ్యత ఆర్‌ఎఫ్‌సిఎల్ యాజమాన్యం బాధ్యత వహించాలని అన్నారు. అనేక సంవత్సరాల పోరాటాల ఫలితంగా ఎఫ్‌సిఐ సంస్థ ఆర్‌ఎఫ్‌సిఎల్‌గా మారిందని, ఇక్కడ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న ఈ పరిశ్రమలో మొదటి నుండి ఇప్పటివరకు అనేక ఆందోళన కార్యక్రమాలకు ఆర్‌ఎస్సిఎల్ అడ్రస్‌గా నిలిచిందని అన్నారు. ఈ ఆందోళనలు ఇలాగే కొనసాగితే పరిశ్రమ పరిస్థితి ఏంటి అని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. కార్మికులు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని, చట్టబద్ధంగా రావలసినటువంటి హక్కులను కావాలని కోరుతున్నారని అన్నారు. ఇప్పటికైనా వారికి రావలసినటువంటి చట్టబద్ధహక్కులను కల్పించి వారి సమస్యను పరిష్కరించి కార్మికులకు న్యాయం చేయాలని ఆర్‌ఎఫ్‌సిఎల్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## నవంబర్ 1న చలో హైదరాబాద్ ను విజయవంతం చేయండి

- వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం

**వేములవాడ, అక్టోబర్ 30 (జనంసాక్షి):**



భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై దాడిని ఖండిస్తూ నవంబర్ 1న తలపెట్టిన చలో హైదరాబాదును ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు హైకోర్టు మాజీ జిపి, బార్ కౌన్సిల్ మెంబర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ బృందం న్యాయవాదులు గురువారం వేములవాడ బార్ అసోసియేషన్ కు విచ్చేసి చలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలని కోరడం జరిగిందని, వారి విజ్ఞప్తి మేరకు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు మాజీ జిపి బైరపాక జయకర్, మాదిగ లాయర్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు వి వి రత్నం, వేములవాడ న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, గుండ రవి, నక్క దివాకర్, బొడ్డు గంగరాజు, బీమా మహేష్ బాబు, గుడిసె సుదర్శన్, పొత్తూరు మల్లేశం తదితరులున్నారు.

## నిర్దిష్ట గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలి..

**నగర అభివృద్ధికి 50 కోట్ల రూపాయలు మంజూరు:జిల్లా కలెక్టర్ శ్రీహర్ష..**
రామగుండం నగర అభివృద్ధికి ప్రభుత్వం మరో 50 కోట్ల రూపాయలను మంజూరు చేసిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం నగరం కార్పొరేషన్ పరిధిలో 2 అభివృద్ధి పనులు చేపట్టేందుకు యూఐడిఎఫ్ స్కీం క్రింద ప్రభుత్వం ఇటీవలే 50 కోట్ల రూపాయలకు బడ్జెట్ విడుదల చేసిందని అన్నారు. యూఐడిఎఫ్ స్కీం క్రింద చేపట్టిన 2 అభివృద్ధి పనులకు నేషనల్ హౌసింగ్ బ్యాంకు 40 కోట్ల రూపాయలు, రాష్ట్ర ప్రభుత్వం 10 కోట్ల రూపాయలు విడుదల చేస్తుందని, ఈ పనులకు మార్చి 2026 నాటికి పూర్తి చేసేలా కార్యాచరణ సిద్ధం చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఆరుగాలం శ్రమించిన అన్నదాతలు హరిగోశ పడుతుండ్రు

- కొనుగోలు లేక నిలిచిపోయిన ధాన్యం
- తడిసిన వడ్లను తక్షణమే కొనుగోలు చేయాలి
- పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి



**సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :** ఆరుగాలం శ్రమించి పండించిన దాన్యం తడిసి అన్న దాతలు హరిగోశ పడుతున్నారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో సింగిల్ విండో ల ద్వారా కొనుగోలు చేపడుతున్న, అలాగే గర్రెపల్లి గ్రామంలో కొనుగోలు చేస్తున్న ధాన్యం అకాల వర్షం ద్వారా తడవడంతో స్థానిక బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బోనస్ అందిస్తామని చెప్పి ఇప్పటివరకు అందించిన దాఖలాలు లేవని కనీసం ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని మార్కెట్ యార్డులో పోసి 10 రోజులు అవుతున్న మాచర్ రావడం లేదంటూ కొనుగోలు నిలిచిపోవడం బాధాకరమని దీని ద్వారా అకాల వర్షానికి ధాన్యం పూర్తిగా తడిసి రంగు మారిందని తక్షణమే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గరేపల్లి సివిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు, గడ్డం మైపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు బాల రామారావు, తాళ్లపల్లి మనోజ్ గౌడ్,బోయిని రాజమల్లయ్య, సుర శ్యామ్, గు దుగుల సతీష్, యాదాసి చంద్రమౌళి, అరుణ్, గొట్టం మహేష్,దయాకర్, శీలం శంకర్,కాంపల్లి రాజు, ఒజ్జె సదయ్య లతోపాటు రైతులు పరుగులు పాల్గొన్నారు.



# అకాల వర్షంతో నష్టపోయిన రైతులకునష్టపరిహారం చెల్లించాలి

**జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు**

**సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :** మండలం లోని సుద్దాల లో జరిగిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు మాట్లాడుతూ,అకాల వర్షానికి రైతులు నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం జిల్లా వైస్ ప్రెసిడెంట్ శనిగర రమేష్ ,జిల్లా కార్యదర్శిలు,బిజెపి సీనియర్ నాయకులు,మండల నాయకులు పాల్గొన్నారు.

# తడసిన ధాన్యంను వెంటనే కొనుగోలు చేయాలి

**- తేమ ఇతర షరతులు మినహాయించాలి - లైవ్ రాష్ట్ర ఇంచార్జ్ బానోత్ నరేష్ నాయక్**

**కోనరావుపేట(జనంసాక్షి):** తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి. ధాన్యం అకాల వర్షానికి తగడంతో ఆందోళనలో వారి ధాన్యం రైతులు ఉన్నారని కొనుగోలులో తేమ ఇతర షరతులను మినయించాలని లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర ఇంచార్జ్ నరేష్ నాయక్ అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం అజ్మీర తండా, భూక్యా రెడ్డి తండా గ్రామాలలోని వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించినారు. కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యంతో రైతులు ఆందోళన చెందుతూ కన్నీరు మున్నిరు కాగా నరేష్ నాయక్ వారిని చూసి చల్లించిపోయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, రైతు ప్రభుత్వం అని మీకు అండగా ఉంటుందని రైతులు ఆందోళన చెందావద్దని,ప్రకృతి విపత్తుతో భారీ అకాల వర్షం పడడంతో రైతులు పండించిన ధాన్యం మండలంలోని అన్ని గ్రామాల్లో ఉన్న కొనుగోలు కేంద్రాల్లో వర్షానికి తడిసిందని, కొన్ని కేంద్రాల్లో వరదకు కొట్టుకపోయిందని అయన అన్నారు. ఆరుగలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చాకా అమ్మే సమయంలో ఇలా జరగడంతో మళ్ళీ పంట పెట్టుబడికి, కుటుంబ పోషణకు తీవ్ర ఇబ్బందులు అవుతాయాన్ని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం,స్థానిక ఎమ్మెల్యే రైతులు పండించిన ధాన్యంను తేమ,ఇతర షరత్తులు లేకుండా వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకువాలని అయన ప్రభుత్వాన్ని కోరారు.





# రైస్ మిల్ ప్రమాదాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

**గాయాల పాలైన వారికి మెరుగైన చికిత్స అందించాలి**

**సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి) :** మండలంలోని కాట్నపల్లి లో గల కనకదుర్గ రైస్ మిల్ ప్రమాదాన్ని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరిశీలించారు. గురువారం సంఘటన స్థలానికి చేరుకున్న అనంతరం సంఘటనకు గల వివరాలను రైస్ మిల్ యజ మానులను అడిగి తెలుసుకున్నారు. మిల్లు ప్రమాదంలో గాయపడిన ఇరువురు కార్మికులు గంగారపు కుమార్, తిరుపతి రాయి రామస్వామి లకు మెరుగైన చికిత్స అందించాలని మిల్లు యజమానులను కోరారు. ఎంత ఆస్తి నష్టం జరిగిందో అడిగి తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకొని ఆస్తి ప్రాణ నష్టం లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు.వారి వెంట బి ఆర్ ఎస్ నాయకులు, రైస్ మిల్ యాజమాన్యం లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో గాయపడ్డ కార్మికులకు 25 లక్షలు నష్టపరిహారం చెల్లించాలి

## పడాల రవీందర్ గౌడ్



**సుల్తానాబాద్,అక్టోబర్ 30(జనంసాక్షి)** మండలంలో తరచూ రైస్ మిల్లులలో ప్రమాదాలు జరుగుతున్నాయని రైస్ మిల్లు యాజమాన్య నిర్లక్ష్యం, భద్రతా ప్రమాణాలు పాటించక పోవడం, భద్రతా పరికరాలు వాడకుండానే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవిందర్ గౌడ్ ఆరోపించారు. రైస్ మిల్లు ప్రమాదంలో గాయపడిన కుటుంబానికి 25 లక్షల రూపాయలు పరిహారం చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పడాల రవిందర్ గౌడ్ డిమాండ్ చేశారు. అధికార యంత్రాంగం ప్రమాదాలు జరిగినప్పుడు నామమాత్రపు తనిఖీలు నిర్వహించి తర్వాత పట్టించు కోకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. వీటిపై సమగ్ర విచారణ జరిపించి రైస్ మిల్లు యాజమాన్యం అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని పడాల రవిందర్ గౌడ్ కోరారు.

# మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించిన పడాల అజయ్ గౌడ్





**సుల్తానాబాద్,అక్టోబర్ 30 (జనంసాక్షి) :** రాష్ట్ర ఐటీ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబును, పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ ను, గురువారం హైదరాబాదులో మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు పడాల అజయ్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్విండో చైర్మన్ కల్లేపల్లి జానీ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు కొమురవెల్లి చక్రధర్, రాజకుమార్, రమణారావు,తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో ధాన్యం వెంటనే అన్‌లోడ్ చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**- మల్కపేట కొనుగోలు కేంద్రం తనిఖీ**
**- కొండాపూర్ లో లెవెల్ కల్వర్టుకు మరమ్మత్తు చేయాలి**
**- వెంకట్రావుపేట చెరువు పరిశీలన**



**కోనరావుపేట(జనంసాక్షి):** కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని రైస్ మిల్లులో అన్ లోడ్ చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. కోనరావుపేట మండలం మల్కపేటలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వడ్ల కుప్పలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు అందుబాటులో ఉండాలని, అన్ని వసతులు కల్పించాలని, తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. రైస్ మిల్లర్ తో స్వయంగా ఫోన్లో మాట్లాడి కొనుగోలు కేంద్రాల నుంచి వచ్చే ధాన్యాన్ని ఆపకుండా వెంటనే అన్ లోడ్ చేయాలని సూచించారు. కొండాపూర్ గ్రామ శివారులో గల లో లెవెల్ కల్వర్టుకు మరమ్మత్తు చేసి రాకపోకలు పునరుద్ధరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వర్షానికి పెంటివాగు ప్రవహించి కొండాపూర్ లో లెవెల్ కల్వర్టు దెబ్బతినగా, గురువారం ఇంచార్జి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కల్వర్టుకు పక్కాగా మరమ్మత్తులు పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని ఆర్ అండ్ బీ అధికారులను ఆదేశించారు.

**వెంకట్రావుపేట చెరువు పరిశీలన**

వెంకట్రావుపేటలోని గద్ద గడి చెరువు లీకేజీ కాగా, రోడ్డు నుంచి ఇంచార్జి కలెక్టర్ అధికారులతో కలిసి కాలినడకన వెళ్లి పరిశీలించారు. చెరువు సామర్థ్యం, పరివాహక ప్రాంతం ఇతర వివరాలు నీటి పారుదల శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రవహిస్తున్న వరద కాలువను దాటి చెరువు కట్ట మీదికి వెళ్లి పరిశీలించారు. కట్టకు ప్రమాదం లేకుండా స్లూయిజ్ గేట్లు, మత్తడి ద్వారా వరద ప్రవాహాన్ని కింద ఉన్న కేశవరావు చెరువుకు పంపిస్తున్నట్లు అధికారులు ఇంచార్జి కలెక్టర్ కు వివరించారు. నీటి సామర్థ్యం తగ్గిన తర్వాత పూర్తి స్థాయిలో లీకేజీ కి మరమ్మత్తులు చేపట్టాలని నీటి పారుదల శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ జిల్లా నీటిపారుదల శాఖ అధికారి కిషోర్ కుమార్, ఆర్&బి ఈఈ నరసింహ చారి, జిల్లా పౌరసరఫరాల అధికారి చంద్ర ప్రకాష్, ఆర్&బి డీఈ శాంతయ్య, నీటి పారుదల శాఖ డీఈ క్రాంతి కుమార్, ఎంపీడీఓ, తహసీల్దార్ తదితరులు పాల్గొన్నారు.